
అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 22, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :296 | పేజీలు :05

# సుకుమార్ ఇంట్లో ఐటీ రైడ్స్



- ఉదయం నుంచే అధికారుల తనిఖీలు
- పుష్ప 2 వసూళ్లకు తగ్గట్టుగా ఐటీ చెల్లింపులు జరగలేదని నిర్ధారణ
- మైత్రీ మూవీ మేకర్స్ బ్యాంకు లావాదేవీలు పరిశీలన

04

# రైలు ప్రమాదంలో 11 మంది మృతి

- పుష్పక్ ట్రైన్ చైన్ లాగడంతో మంటలు
- ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కిందకు..
- అదే సమయంలో ప్రయాణికులపైకి దూసుకొచ్చిన బెంగళూర్ ఎక్స్‌ప్రెస్
- మహారాష్ట్రలోని జల్ గావ్ ప్రాంతంలో ఘటన
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు..
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

05

# ప్రాణంతీసిన వివాహేతర సంబంధం



- నడిరోడ్డుపై ఆటోడ్రైవర్ హత్య
- హన్మకొండలో పట్టపగలే దారుణం
- కత్తితో విచక్షణారహితంగా దాడి
- మృతుడు మడికొండకు చెందిన మాచర్ల రాజ్‌కుమార్
- పోలీసుల అదుపులో నిందితుడు ఏనుగు వెంకటేశ్వర్లు
- నిందితుడు, మృతుడు ఇద్దరూ ఆటో డ్రైవర్లే..

03



# కబ్జాదారుల్లో వణుకు

- గత ప్రభుత్వంలోని పెద్దలు, అధికారుల సహకారంతో దందా
- ఆధారాలతో రెవెన్యూ అధికారులకు కంప్లైంట్స్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో
- స్థానిక ఎన్నికల్లో దెబ్బ కొట్టేందుకు హస్తంపార్టీ పక్కా వ్యూహం
- నర్సంపేటలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- నియోజకవర్గంలో కాకరేపుతున్న పరిణామాలు

02

## బీఆర్ఎస్ నేతల అక్రమాలపై కాంగ్రెస్ ఫోకస్

### గులాబీ నేతల బెంబేలు


- వరుస ఫిర్యాదులతో గులాబీ నేతల బెంబేలు
- కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా !
- ఆక్రమించిన స్థలాల్లోనే దర్జాగా అక్రమ నిర్మాణాలు

పదేండ్లు అధికారాన్ని అడ్డంపెట్టుకొని నర్సంపేట నియోజకవర్గంలో కొందరు బీఆర్ఎస్ నేతలు అడ్డూ అదుపులేకుండా సాగించిన భూదందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల అండ, అధికారుల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమించిన భూబకాసురులపై చర్యలకు రంగం సిద్ధమవుతోంది. పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను దిగమింగిన గులాబీ లీడర్ల చిట్టాను కాంగ్రెస్ నేతలు అధికారుల ముందుంచుతుండటం కలకలంరేపుతోంది, ఎవరెవరు, ఎక్కడెక్కడ, ఎంత మేర భూమి చెరబట్టారో పూర్తి ఆదారాలతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. మరి కొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండగా బీఆర్ఎస్ నేతల కబ్జాల బాగోతం వెలుగు చూస్తుండటంతో ఆపార్టీకి నష్టం తప్పదనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్‌ను చావు దెబ్బ కొట్టేందుకు అధికార పార్టీ నేతలు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఇప్పుడున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే గత ప్రభుత్వంలో ఆక్రమణకు గురైన భూములు, కబ్జాకోరుల బండారం బట్టబయలు అవుతుందనే టాక్ వినిపిస్తోంది. మొత్తంగా బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదులు నియోజకవర్గంలో పొలిటికల్ వార్‌కు తెరలేపాయి. - అక్షరదర్బార్, నర్సంపేట

# పెద్దల అండ ఉంది

- అక్రమార్జనపై సన్నిహితులతో ఆమ్దాని
- లక్ష్యాలు నిర్దేశించుకుని కలెక్షన్స్ చేస్తుండటంపై రంగంలోకి నిఘా విభాగాలు
- ఆఫీసులో ఫైల్స్ రేట్ల పెంపు, లారీల ఓనర్ల నుంచి మామూళ్ల వసూళ్లపై ఆరా
- వెలుగులోకి వస్తున్న మరెన్నో బాగోతాలు
- చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనాలు

05



లక్ష్యాలను నిర్దేశించుకుని అక్రమార్జనలో దూసుకెళ్తున్న ఆమ్దాని కలెక్షన్స్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఆఫీస్ లో అమాంతం పెంచిన పని (ఫైల్ ) రేట్లు, ఇసుక లారీల ఓనర్ల నుంచి నెల నెలా మామూళ్ల రూపంలో వసూలు చేస్తున్న ఫిక్స్ అమౌంట్, ఈ కలెక్షన్స్ కేంద్రాలైన పెట్రోల్ బంకులు, కిరాణా షాపులు, హోటళ్ల వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆమ్దాని కలెక్షన్స్ మరెన్నో వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది. రూపాలపల్లిగా ప్రచారంలో ఉన్న ఓ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఆమ్దాని ఈనెల ఒకటి నుంచి ఫైల్ రేట్లను భారీగా పెంచడం, ఇసుక రవాణా చేస్తున్న లారీల ఓనర్ల నుంచి ప్రతినెల మామూళ్ల రూపంలో ఫిక్స్ డ్ అమౌంట్ వసూలు చేస్తుండటంపై సోమ, మంగళ వారం 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. రవాణా రంగంలో ఈ కథనాలు తీవ్ర చర్చ చర్చకు తెర లేపాయి.

- అక్షర దర్బార్, వరంగల్

# కుటుంబానికి హెల్మెట్ రక్ష

బైక్ ర్యాలీ ప్రారంభించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

05





ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో ఉమారాణి, అధికారులు

- గులాబీ నేతల అక్రమాలపై కాంగ్రెస్ ఫోకస్
- వరుస ఫిర్యాదులతో గులాబీ నేతల బెంబేలు
- కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా !
- ఆక్రమించిన స్థలాల్లోనే దర్జాగా అక్రమ నిర్మాణాలు
- గత ప్రభుత్వంలోని పెద్దలు, అధికారుల సహకారంతో దందా
- ఆధారాలతో రెవెన్యూ అధికారులకు కంప్లైంట్స్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో
- స్థానిక ఎన్నికల్లో దెబ్బకొట్టేందుకు హస్తం పార్టీ పక్కా వ్యూహం
- నర్సంపేటలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- నియోజకవర్గంలో కాకరేపుతున్న పరిణామాలు



# కబ్జాదారుల్లో వణుకు

అక్షరదర్బార్, నర్సంపేట : పదేండ్లు అధికారాన్ని అడ్డంపెట్టుకొని నర్సంపేట నియోజకవర్గంలో కొందరు బీఆర్ఎస్ నేతలు అడ్డూ అదుపులేకుండా సాగించిన భూదందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల అండ, అధికారుల సహకారంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమించిన భూబకాసురులపై చర్యలకు రంగం సిద్ధమవుతోంది. పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను దిగమింగిన గులాబీ లీడర్ల చిట్టాను కాంగ్రెస్ నేతలు అధికారుల ముందుంచుతుండటం కలకలంరేపుతోంది, ఎవరెవరు, ఎక్కడెక్కడ, ఎంత మేర భూమి చెరబట్టారో పూర్తి ఆదారాలతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. మరికొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండగా బీఆర్ఎస్ నేతల కబ్జాల బాగోతం వెలుగు చూస్తుండటంతో ఆపార్టీకి నష్టం తప్పదనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్‌ను చావు దెబ్బ కొట్టేందుకు అధికార పార్టీ నేతలు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఇప్పుడున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే గత ప్రభుత్వంలో ఆక్రమణకు గురైన భూములు, కబ్జాకోరుల బండారం బట్టబయలు అవుతుందనే టాక్ వినిపిస్తోంది. మొత్తంగా బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదులు నియోజకవర్గంలో పొలిటికల్ వార్‌కు తెరలేపాయి.

## యథేచ్ఛగా ఆక్రమణలు

నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్‌లో గల 702 సర్వే నంబర్‌లో 20 గుంటలతోపాటు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వెనకాల 5 ఎకరాల మిట్ట కాలువను ఆక్రమించాడని బీఆర్ఎస్ రాష్ట్ర నేత రాయిడి రవీందర్‌రెడ్డిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దళితుల, ప్రభుత్వ భూములను ఆక్రమించిన రవీందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరు మధుకర్ ఇటీవల నర్సంపేట ఆర్డీవో, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం పట్టణంలోని సర్వే నంబర్ 111లో 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారనే ఆరోపణలున్నాయి. ఆక్రమించిన స్థలంలో ఇంటి నిర్మాణంతోపాటు కట్టె కోత మిషన్ ఏర్పాటు చేసుకున్నాడని, మల్లంపల్లి రోడ్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించుకున్నాడని ఆయనపై అధికారులకు ఫిర్యాదులు అందాయి. కాగా మరో బీఆర్ఎస్ నాయకుడు పట్టణంలోని ఖానాపూర్ రోడ్‌లో అక్రమంగా భూమి కబ్జా చేయడమేగాక అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ కట్టుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అంతేగా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్, నెక్కొండ, ఖానాపురం, మాధన్నపేట, మల్లంపల్లి రోడ్‌లోని సాగునీటి కాలువల పక్కన గల ప్రభుత్వ స్థలాలను కొందరు బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని, ఎకరాల కొద్ది అసైన్డ్ భూములను వదల్లేదనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని కొందరు బీఆర్ఎస్ నేతలు పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు రూ. 60 కోట్ల విలువైన భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.

## ఎన్నికలకు ముందే రాజకీయ వేడి

లోకల్‌బాడీ ఎలక్షన్స్ కు ముందే నర్సంపేట నియోజకవర్గంలో పొలిటికల్ హీట్ పెరిగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతోపాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి విజయంసాధించారు. అప్పటి నుంచి బీఆర్ఎస్‌లోని కొందరు కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొనే నేతలు సైతం ఉండటంతో వీరిని ఎమ్మెల్యే పార్టీలో చేర్చుకోకుండా దూరంపెట్టినట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ లో చేరేందుకు చేసిన రాయబారాలు బెడిసికొట్టాయి. ఈక్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ ప్లాన్ అమలు పర్చేందుకు ఈ ఫిర్యాదులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. గులాబీ పార్టీలోని ముఖ్య నాయకులే టార్గెట్ గా ముందుకు కదులుతున్నట్లు నియోజకవర్గంలో చర్చ కొనసాగుతున్నది. ఇదే వ్యూహాన్ని నర్సంపేట పట్టణానికే కాకుండా నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో కూడా అమలు చేసేందుకు కాంగ్రెస్ సిద్ధపడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ కోరారు. ఈమేరకు నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎమ్మార్వో రాజేష్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం ఎన్జీవోస్ కాలనీ సర్వే నెంబర్ 111లోని ప్రభుత్వ భూమి సుమారు 4 ఎకరాలను కబ్జా చేశాడన్నారు. ఆక్రమించిన భూమిలో ఇంటితో పాటు కర్రకోత మిల్లును ఏర్పాటు చేసుకుని చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాడని ఫిర్యాదు చేశాడు. ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ప్రభుత్వం సాధీనం చేసుకోవాలని కోరారు. అంతే కాకుండా మల్లంపల్లి రోడ్డులో అక్రమంగా నిర్మించిన సత్యం ఫంక్షన్ హాల్, ఖానాపూర్ రోడ్డులో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన మరో ఫంక్షన్ హాల్ స్థలాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములుగా గుర్తించి స్వాధీనం చేసుకోవాలని ఆయన అధికారులను కోరారు.




# పథకాలను అర్హులందరికీ అందించాలి

## - ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కోసమే గ్రామసభలను నిర్వహిస్తునట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం గణపురం మండలంలోని మైలారం, గాంధీనగర్, రేగొండ మండలంలోని పోచంపల్లి, చిట్యాల మండలంలోని తిర్మలాపూర్, మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల, టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామాల్లో గ్రామ సభలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అర్హులైన వారు జాబితాలో పేరు రాకుంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

# అర్హులు ఆందోళన చెందొద్దు

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అక్షర దర్బార్, పరకాల : నిరంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం నడికూడ మండలం రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య హాజరై మాట్లాడుతూ నాలుగు పథకాల అమలుపై అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయాలని కోరారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ పసునూరి వనజ
- ఫిబ్రవరి 10 చివరి తేదీ

అక్షర దర్బార్,తొర్రూరు : 2025-26 విద్యా సంవత్సరానికి గాను తొర్రూరులోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పసునూరి వనజ తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లకు గాను మైనార్టీ విద్యార్థులకు 60, నాన్ మైనారిటీలకు 20 సీట్లు కేటాయిస్తామన్నారు. 6, 7, 8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు గాను మైనార్టీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు.ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీ, బైపిసి కోర్సులకు గాను 80 సీట్లకు దరఖాస్తులు కోరుతున్నామని, అందులో మైనార్టీలకు 60, నాన్ మైనారిటీలకు 20 సీట్లు దక్కుతాయన్నారు. ఫిబ్రవరి 10లోగా http://tmreistelangana.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 7995057928 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ప్రాణం తీసిన

# వివాహేతర సంబంధం

- నడిరోడ్డుపై ఆటోడ్రైవర్ హత్య
- హన్మకొండలో పట్టపగలే దారుణం
- కత్తితో విచక్షణారహితంగా దాడి
- మృతుడు మడికొండకు చెందిన మాచర్ల రాజ్ కుమార్
- పోలీసుల అదుపులో నిందితుడు ఏనుగు వెంకటేశ్వర్లు
- నిందితుడు, మృతుడు ఇద్దరూ ఆటో డ్రైవర్లే..


మృతి చెందిన మాచర్ల రాజ్ కుమార్

అక్షరదర్బార్, హన్మకొండ: హనుమకొండలో దారుణం జరిగింది. వివాహేతర సంబంధం ప్రాణం తీసింది. పట్టపగలే నడిరోడ్డుపై ఆటోడ్రైవర్ హత్య కలకలం రేపింది. అదాలత్ జంక్షన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాజీపేట మండలం మడికొండకు చెందిన మాచర్ల రాజ్‌కుమార్‌ను మరో ఆటో డ్రైవర్ ఏనుగు వెంకటేశ్వర్లు విచక్షణా రహితంగా కత్తితో పొడిచి చంపేశాడు. విషయం తెలిసిన వెంటనే సుబేదారి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు. ఒకే మహిళతో ఇద్దరు వివాహేతర సంబంధంపెట్టుకోగా, వీరి మధ్య తలెత్తిన వివాదం కారణంగానే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఓవైపు వ్యక్తి దారుణ హత్యకు గురవుతుంటే చుట్టూ ఉన్న జనం మాత్రం చోద్యం చూస్తూ నిలబడ్డారు. పైగా హత్య జరిగే దృశ్యాలను తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించడం గమనార్హం.

### విచక్షణారహితంగా..

నిత్యం ఎంతో రద్దీగా ఉండే హైదరాబాద్ – వరంగల్ ప్రధాన హైవే వద్ద డీమార్ట్ సమీపంలో ఆటో డ్రైవర్ రాజకుమార్ ఆటోలో ఉన్న సమయంలో ఏనుగు వెంకటేశ్వర్లు అక్కడకు చేరుకున్నాడు. వెంటనే తనతో తెచ్చుకున్న కత్తితో రాజ్‌కుమార్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆటోడ్రైవర్ కడుపులో దాదాపు 15 సార్లు కత్తితో పొడిచాడు. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పక్కనే ఉన్న వ్యక్తులు ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ సదరు వ్యక్తి.. ఆపకుండా పదేపదే పొడిచాడు. రాజ్‌కుమార్ కిందపడినప్పటికీ వదలకుండా చివరకు గొంతులో కూడా కత్తితో పొడిచాడు. దీంతో ఆటోడ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆపై నిందితుడు వెంకటేశ్వర్లు వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటన హనుమకొండలో తీవ్ర కలకలం రేపింది.

### ఇదే కారణమా..

ఓ మహిళ విషయంలో ఇద్దరి మధ్య తలెత్తిన వివాదమే హత్యకు కారణంగా ప్రాథమికంగా తెలుస్తోంది. మహిళతో రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు వివాహేతర సం బంధం పెట్టుకున్నారు. ఇదే క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి రాజ్ కుమార్ ను వెంకటేశ్వర్లు హత్య చేసి నట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు సుబే దారి పోలీసులు అక్క డకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు సేకరించారు. నిందితుడి కోసం పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు, మృతుడు ఇద్దరు ఆటోడ్రైవర్లే. ఎప్పటికీ రద్దీగా ఉండే ప్రాంతంలో, జిల్లా కోర్టుకు కూతవేటు దూరంలోనే ఈ ఘటన జరగడం సంచలనం రేపింది.



ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ సంపత్ రావు, విద్యార్థులు

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**- భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు**

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో కాటారం రోడ్డులోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్షయాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని, మర్డర్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట పృుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏఎంవీఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, శిక్షణ ఎస్సై గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్నప్రిన్సిపాల్

## హ్యాండ్ బాల్ పోటీల్లో ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, కాటారం :46వ తెలంగాణ స్టేట్ లెవెల్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈనెల 18 నుండి 20 వరకు జరగ్గా ఫైనల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు వరంగల్ జిల్లా జట్టుపై 18–16 స్కోరుతో విజయం సాధించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తరుపున కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు జితేందర్, వంశీ, చందర్, చంటి చందులాల్ ఆడారు. కరీంనగర్ టీం కెప్టెన్ గా జితేందర్ వ్యవహరించడమే కాకుండా బెస్ట్ ప్లేయర్ అవార్డు కూడా సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్ అభినందించారు.

## కాంగ్రెస్ లీడర్ సమక్షంలో గ్రామసభ

- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మందల రాజిరెడ్డి

అక్షర దర్బార్,కాటారంఃమహాముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన సంక్షేమ పథకాల దరఖాస్తు స్వీకరణ గ్రామసభ కాంగ్రెస్ లీడర్ సమక్షంలో నిర్వహించడం దారుణమని మహాముత్తారం మాజీ జెడ్పిటీసి మందల రాజిరెడ్డి దుయ్యబట్టారు.బుధవారం మండలకేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ గ్రామసభలో మండల ప్రత్యేక అధికారిగా ఉన్నటువంటి జిల్లా స్థాయి అధికారి కాంగ్రెస్ పార్టీ లీడర్ను కూర్చోబెట్టడం వెనుక ఉన్న మర్మమేంటని రాజిరెడ్డి ప్రశ్నించారు.దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆ అధికారిపై చర్యలు తీసుకునేవరకు పోరాడుతామన్నారు.అలాగే ప్రజాపాలనలో ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకున్న వారందరి పేర్లు నమోదు చేసుకున్నామని చెప్పిన ప్రభుత్వం మరలా దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం వెనుక ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నట్లుగా ఉందన్నారు.అలాగే సర్వే లిస్టులో నిరుపేదల పేర్లు లేకపోవడం దారుణమని ప్రభుత్వం ఇదంతా లోకల్ ఎలక్షన్స్ కోసం ఆడుతున్న కపట నాటకమన్నారు.కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే అన్ని పథకాల తీరు అమలయ్యేలా కనబడుతున్నాయని ప్రజలందరూ గమనిస్తున్నారని రాజిరెడ్డి వివరించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు మార్క రాము గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్,రాంబాబు, సత్తిరెడ్డి, సారయ్యలు పాల్గొన్నారు.



## పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, కాటారం : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ నిరంతరం ఉంటుందని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం కాటారం మండలంలోని ధన్వాడ, కొత్తపల్లి గ్రామాల్లో రెండవ రోజు జరుగుతున్న ప్రజాపాలన గ్రామ సభలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామసభకు విచ్చేసిన ప్రజలకు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24 వరకు గ్రామసభలు కొనసాగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీఆర్డీఓ నరేష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ప్రత్యేక అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులకు రంజిత్ రెడ్డి ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, నెక్కొండ : మండలానికి చెందిన పుల్యాల హరిక– నవీన్ దంపతుల వివాహం బుధవారం జరగగా టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,చల్ల శ్రీపాల్ రెడ్డి,కుసుమ చెన్నకేశవులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్ వనం యాకంతం అరూరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు

బుధవారం
22.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# చోరీలకు పాల్పడిన నిందితుడి అరెస్ట్

- ఐదు గ్రాముల బంగారు, 61 గ్రాముల వెండి, రూ 60 వేల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సుబేదారి ఇన్ స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ : తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడిన దొంగను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడి నుంచి సుమారు రూ. 50 వేల విలువ గల ఐదు గ్రాముల బంగారు, 61 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ సంబంధించి సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా కరక్కాయలగూడెంకు చెందిన సన్నిధి ఆంజనేయులు కూలీ పనులు చేస్తూ వచ్చే ఆదాయంతో జల్సాలు చేసేవాడు. జల్సాలకు అదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో తాళం చేసి వున్న ఇంటిలో చోరీ చేసి ఐదు గ్రాముల బంగారు, 61 గ్రాముల వెండి ఆభరణాలు, రూ 60 వేల నగదును ఎత్తుకెళ్లాడు. నిందితుడు గతంలోనూ పలుమార్లు చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ రోజు మరోమారు చోరీ చేసేందుకు హంటర్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.



నిందితుడిని పట్టుకున్న పోలీసులు



# మాజీ ఎమ్మెల్యే చల్లా నివాళి

అక్షర దర్బార్, పరకాల: పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గూడెం శంకరయ్య తల్లి గూడెం నర్సవ్వ కొద్దిరోజుల క్రితం మృతిచెందగా నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో ఆమె దశదిన ఖర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఆయన వెంట నడికుడ,పరకాల మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నల్లబెల్లి మండల కేంద్రంలో గ్రామసభ

అక్షర దర్బార్, నల్లబెల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి సాధ్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాల ఎంపికకు నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారనీ మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరి జేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఇస్తామన్నారు. మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

# అర్హులు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ సుష్మ

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాల కోసం జాబితాలో పేర్లు రాని అర్హులు గ్రామసభల్లో ధరఖాస్తు చేసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలిపారు. బుధవారం పట్టణంలోని 3,4, 15, 16, 17 ,22 వార్డుల్లో మున్సిపల్ సభ నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ సుష్మ మాట్లాడుతూ.. తొలి జాబితాలో పేరు నమోదు కాని వారు గ్రామసభలో నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురువారం 1,2, 12, 13, 14 వార్డులో మున్సిపల్ సభ స్థానిక సీఎస్ఐ స్కూల్ ఆవరణలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆర్వో రఘు, టిపిఎస్ ఖురేషి, కౌన్సిలర్లు చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సుష్మ

# గ్రంథాలయం ప్రారంభం

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సీవీ రామన్ సైన్స్ ల్యాబ్, సావిత్రిబాయి పూలే గ్రంథాలయాన్ని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్, సైన్స్ ల్యాబ్ పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్ నాగరాజు విద్యార్థుల కోసం సైన్స్ మెటీరియల్, గ్రంథాలయానికి సంబంధించిన పుస్తకాల కోసం ఆర్థిక సహకారం అందించగా స్థానిక దాతలు కూడా ఆర్థిక సహకారాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థులకు బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.





పరిశీలిస్తున్న సోదా అనిత రామకృష్ణ

# డ్రైనేజ్ స్థలం పరిశీలన

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు వెల్లంపల్లి రోడ్డులో గల సైడ్ డ్రైనేజ్ స్థలాన్ని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఏకు రాజు, మున్సిపల్ ఏఈ రంజిత్, నాయకులు బొచ్చు శ్రీనివాస్, బొచ్చు సాల్మన్, రేండ్ల సంపత్, వేముల ఆంజనేయులు, సాదు రఘువీర్, తెప్ప కన్నయ్య, డివిఎన్ చారి, కొండపల్లి చందు, బొచ్చు మోహన్, మునుగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం 15 వార్డు..

- అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కౌన్సిలర్
- సీసీ రోడ్లు పూర్తి చేసుకున్న 15వ వార్డ్
- కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటున్న కౌన్సిలర్ సుజాత సాయి తిరుపతి రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని 15 వార్డు అభివృద్ధికి మారుపేరుగా నిలిచింది. వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ పరకాల పట్టణంలోని తన వార్డులో మొట్టమొదటిగా సిసి రోడ్లను, డ్రైనేజీ పనులను చేసిన ఘనత చేజిక్కించుకున్నారు. దాదాపు సిసి రోడ్ల విషయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వాదంతో వాణి బుక్ సెంటర్ నుండి ప్రభుత్వ హాస్పిటల్ వరకు 50 లక్షలతో సిసి రోడ్లను పూర్తి చేశారు. 40 లక్షల మున్సిపాలిటీ నిధులతో సిపిఐ మార్కండేయ కాలనీలో సైడ్ సైడ్ డ్రైనేజ్, చందుపట్ల, రజక వాడలో డ్రైనేజీ, సిసి రోడ్లను పనులు కూడా పూర్తి చేసి వార్డ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. ఏ సంక్షేమ పథకం వచ్చిన తన వార్డు ప్రజలకు రావాలని కృషిచేసి ప్రతి పథకంలో తన వార్డు ప్రజలకు ఇప్పించిన ఘనత సుజాత సాయి తిరుపతి రెడ్డికి ఉంది. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ పరకాల పట్టణంలోని అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగిన కౌన్సిలర్ సుజాత సాయి తిరుపతి రెడ్డి అని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. 15 వ వార్డులో ముఖ్యమైన వ్యాపార సముదాయాలు ఉండగా వారికి సమస్యలు లేకుండా వ్యాపారాలు సజావుగా సాగేందుకు కృషి చేశారు. పరకాల పట్టణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముఖ్యులలో ఒకరిగా సాయి తిరుపతి రెడ్డి ఉండి 2002లో ఎంపీటీసీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. అప్పటినుండి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అనుచరులుగా ఉండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు. ఎన్ని ప్రలోభాలు చూపెట్టిన వేరే పార్టీకి పోకుండా తాను నమ్మిన బిఆర్ఎస్ పార్టీలోనే ముందుకు సాగుతూ కార్యకర్తలు కంటికి రెప్పలా చూసుకుంటున్నాడని పలువురు వార్డు ప్రజలు పేర్కొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో తమ వార్డుకు మళ్ళీ సాయి తిరుపతి రెడ్డి రావాలని వార్డ్ ప్రజలు కోరుకుంటున్నారు.


15వ వార్డు కౌన్సిలర్ సుజాత సాయి తిరుపతిరెడ్డి

# కుటుంబానికి హెల్మెట్ రక్ష

## బైక్ ర్యాలీ ప్రారంభించిన సీపీ అంబర్ కిషోర్ ఝా


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: కుటుంబం క్షేమం కోసమైనా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణాశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరుకాగా, అదనపు డీసీపీ రవి పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలై వాహనదారుడు మరణిస్తున్నాడని అన్నారు. మీపై అధారపడి జీవిస్తున్న మీ కుటుంబంబం కోసమైనా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీలు సత్యనారాయణ, నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్దల అండ ఉంది



- అక్రమార్జనపై సన్నిహితులతో ఆద్దాని
- లక్ష్యాలు నిర్దేశించుకుని కలెక్షన్స్ చేస్తుండటంపై రంగంలోకి నిఘా విభాగాలు
- ఆఫీసులో ఫైల్స్ రేట్ల పెంపు, లారీల ఓనర్ల నుంచి మామూళ్ల వసూళ్లపై ఆరా
- వెలుగులోకి వస్తున్న మరెన్నో బాగోతాలు
- చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనాలు

అక్షర దర్బార్ వరంగల్ : లక్ష్యాలను నిర్దేశించుకుని అక్రమార్జనలో దూసుకెళ్తున్న ఆమ్దాని కలెక్షన్స్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఆఫీస్ లో అమాంతం పెంచిన పని (ఫైల్) రేట్లు, ఇసుక లారీల ఓనర్ల నుంచి నెల నెలా మామూళ్ల రూపంలో వసూలు చేస్తున్న ఫిక్స్ అమౌంట్, ఈ కలెక్షన్స్ కేంద్రాలైన పెట్రోల్ బంకులు, కిరాణా షాపులు, హోటళ్ల వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆమ్దాని కలెక్షన్స్ మరెన్నో వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు ఆమ్దాని అక్రమార్జన, అందిన కాడికి దండుకునేందుకు అవలంబిస్తున్న విధానాలను విని నిఘా విభాగాల అధికారులు విస్తుపోతున్నట్లు సమాచారం. రూపాలపల్లిగా ప్రచారంలో ఉన్న ఓ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఆమ్దాని ఈనెల ఒకటి నుంచి ఫైల్ రేట్లను భారీగా పెంచడం, ఇసుక రవాణా చేస్తున్న లారీల ఓనర్ల నుంచి ప్రతినెల మామూళ్ల రూపంలో ఫిక్స్ డ్ అమౌంట్ వసూలు చేస్తుండటంపై సోమ, మంగళవారం 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. రవాణా రంగంలో ఈ కథనాలు తీవ్ర చర్చ చర్చకు తెర లేపాయి. రవాణా శాఖలోని ఉన్నతాధికారులు కూడా ఆమ్దాని వ్యవహారంపై తమ నెట్ వర్క్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వినికిడి. ఇదే సమయంలో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆమ్దాని అక్రమాలు, కలెక్షన్స్ పై లోతుగా సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. ఆఫీసులో పని రేట్లు గతంలో ఎంత ఉండే, ఈ నెల ఒకటి నుంచి ఎంత శాతం పెంచారు, ఇసుక రవాణా లారీల ఓనర్ల నుంచి నెల నెలా మామూళ్లు ఏ స్థాయిలో వసూలు చేస్తున్నారు, ఈ కలెక్షన్స్ కోసం వాడుతున్న పెట్రోల్ బంకులు, కిరాణా షాపులు, హోటళ్లు ఏవనేది తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఆఫీసులో రేట్ల వసూలు, లారీల ఓనర్ల నుంచి మామూళ్ల వసూళ్లకు ఆమ్దాని నియమించిన అసిస్టెంట్లు, ఇతరులు ఎవరనేది కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొన్ని అసోసియేషన్ల నుంచి నెల నెలా భారీ మొత్తంలో ఆమ్దానికి మామూళ్లు ముడుతున్నట్లు కూడా నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. మరెక్కడా లేని రీతిలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ ఆమ్దాని తన ఎజెండా అమలుతో అదనపు సంపాదనే టార్గెట్ గా ముందుకు వెళ్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తనను ఎవరేమి చేయరు, తనకు డిపార్ట్మెంట్ లోనే కాదు పొలిటికల్ గాను సహకారం ఉంది. తాను ఒక్కడినే తినటం లేదు, కొందరు పెద్దలకు అడిగిన పని చేసి పెడుతున్నా అని ఆమ్దాని సమర్థించుకుంటున్నారని టాక్. ఈ విషయమూ నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. రేపటి సంచికలో మరిన్ని వివరాలు..

# సుకుమార్ ఇంట్లో ఐటీ రైడ్స్

- ఉదయం నుంచే అధికారుల తనిఖీలు
- పుష్ప 2 వసూళ్లకు తగ్గట్టుగా ఐటీ చెల్లింపులు జరగలేదని నిర్ధారణ
- మైత్రీ మూవీ మేకర్స్ బ్యాంకు లావాదేవీలు పరిశీలన



అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్‌లో రెండో రోజూ సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీశాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ప్రముఖ దర్శకుడు సుకుమార్ ఇంట్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆయన నివాసంలో బుధవారం తెల్లవారుజామున ఐటీ అధికారులు సోదాలు చేశారు. ఇటీవల విడుదలైన 'పుష్ప-2 సినిమా భారీ కలెక్షన్ల నేపథ్యంలో ఈ మూవీ మేకర్స్ (మైత్రి మూవీ మేకర్స్) ఇళ్లపై నిన్నటి నుంచి రైడ్స్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆ చిత్ర దర్శకుడు సుకుమార్ ఇంట్లోనూ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. పుష్ప 2 వసూళ్లకు తగ్గట్టుగా ఐటీ చెల్లింపులు జరగలేదని అధికారులు నిర్ధారణకు వచ్చారు. మరోవైపు ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, ఆఫీసులోనూ సోదాలు కొనసాగుతున్నాయి. అలాగే మైత్రీ మూవీ మేకర్స్ కార్యాలయం, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి శంకర్ నివాసాలు, మ్యాంగో మీడియా సంస్థ, సత్య రంగయ్య ఫైనాన్స్, నిర్మాత అభిషేక్ అగర్వాల్‌తో పాటు ఇతర ఫైనాన్స్ కంపెనీలలోనూ ఐటీశాఖ అధికారుల తనిఖీలు జరుగుతుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

# అప్పులు తీర్చేందుకు చోరీలు

- ఒంటరి మహిళలే టార్గెట్‌గా చైన్‌స్నాచింగ్
- గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకున్న హన్మకొండ పోలీసులు



నిందితుడిని పట్టుకున్న పోలీసులు

అక్షరదర్బార్, హన్మకొండ: మహిళ మేడలో బంగారు గొలుసు చోరీ చేసిన దొంగను హనుమకొండ, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. చైన్ స్నాచర్ నుండి పోలీసులు 3 లక్షల 60 వేల రూపాయల విలువ గల 45 గ్రాముల బంగారు గొలుసుతోపాటు సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ వివరాలను వెల్లడించారు. నర్సంపేటకు చెందిన ములక విజయ్‌కుమార్ (29) హైదరాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసై చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. తనకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో స్నేహితులు, పరిచయస్తుల వద్ద అప్పులు చేసేవాడు. ఈక్రమంలో అప్పు ఇచ్చిన వారు డబ్బు తిరిగి ఇవాల్సిందిగా నిందితుడిపై ఒత్తిడి తీసుక వస్తుండంతోపాటు, ఇదే విషయంలో నిందితుడికి భార్యతో ఘర్షణ జరగడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం మహిళల మెడలో బంగారాన్ని చోరీ చేసేందుకు సిద్దపడ్డాడు. ఈక్రమంలోనే నిన్న మధ్యాహ్నం హన్మకొండ కొత్తూరు జెండా ప్రాంతంలో ఓ వృద్దురాలు ఒంటరిగా కాయగూరలు కొనుగోలు చేసి తిరిగి ఇంటిలోకి తిరిగి వెళ్ళే క్రమంలో ఒక్కసారిగా మెడలోని బంగారు గోలుసు చోరీ చేసి తప్పించుకొని పారిపోయాడు. బాధితురాలు హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అప్రమత్తమైన పోలీసులు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడుని అరెస్టు చేశారు. చోరీ చేసిన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇదే తరహాలో ఖమ్మం, జనగామ, వరంగల్, కాజీపేట, పర్వతగిరి, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు.

# రైలు ప్రమాదంలో 12 మంది మృతి

- పుష్పక్ ట్రైన్ చైన్ లాగడంతో మంటలు
- ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కిందకు..
- అదే సమయంలో ప్రయాణికులపైకి దూసుకొచ్చిన బెంగళూర్ ఎక్స్‌ప్రెస్
- మహారాష్ట్రలోని జల్‌గావ్ ప్రాంతంలో ఘటన
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు..
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

అక్షరదర్బార్, ముంబై : మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు పుకార్లు వచ్చాయి. దీంతో రైలులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు రైలులో నుంచి కొందరు కిందకి దూకారు. అయితే, అదే సమయంలో వారు దూకిన ట్రాక్‌పైకి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ దూసుకురావడంతో 12 మంది ప్రయాణికులు అక్కడిక్కడే మృతి చెందారు. పదుల సంఖ్యలో తీవ్రగాయాల పాయ్యారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని జల్‌గావ్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పుష్పక్ ట్రైన్ చైన్ లాగడంతోనే మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడినవారిని హుటాహుటిన ఆస్పత్రులకు తరలించారు.

# రూ. 2.1 కోట్ల విలువైన గంజాయి దహనం

32 కేసుల్లో 807 కిలోలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని దహనం చేశారు. 32 కేసుల్లో స్వాధీనం చేసుకున్న దాదాపు రూ. 2.1 కోట్ల విలువ గల 807 కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్లో గంజాయిని దహనం చేశారు.